సాక్షి e-paper

Print Email Clip Article Image View

Rate This Article

# ఆరోగ్యంపై పోలీసులకు శ్రద్ధ అవసరం

## సీఐ సూర్యనారాయణరెడ్డి

రేపల్లె రూరల్, న్యూస్‌లైన్

పోలీసులకు శరీర దారుఢ్యం అవసరమని రేపల్లె రూరల్ సీఐ ఎం.సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. కొత్తపల్లి సాయిశ్రీనివాస్ ప్రసాద్ ఆర్థిక సాయంతో మెడికల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేపల్లె సర్కిల్ పరిధిలోని పోలీసులకు మార్నింగ్ వాక్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యపరమైన నిబంధలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. 2.5 కిలోమీటర్ల నడక పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను చెరుకుపల్లి పోలీస్‌స్టేషన్‌కు చెందిన మురళి, రేపల్లె పోలీస్‌స్టేషన్‌కు చెందిన హర్ష, పోలరాజు కైవసం చేసుకున్నారు. బహుమతులు సాధించిన వారికి సీఐ జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు అవ్వారు వెంకటబ్రహ్మం, ఆనంద్‌బాబు, సుబ్బారావు, డాక్టర్ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



**ప్రథమ బహుమతి అందిస్తున్న సీఐ, పక్కన ఎస్ఐ తదితరులు**